క్లుప్తంగా

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం



చిత్రపటానికి పూలమాల వేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

నల్లగొండ టూటౌన్: రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు జాన్‌హెన్రీడూనా హంట్ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవన్‌లో బుధవారం రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం హంట్ చిత్రపటానికి సొసైటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుల్లారావు, కోశాధికారి మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు జె.దశరథ, ఎస్.సరస్వతి, బి.ఈశ్వరయ్య, మెడికల్ ఆఫీసర్ డా. రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

నల్లగొండ టూటౌన్, నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని నర్సింగ్‌బట్ల, తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, పలువురు కార్యకర్తలు బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కోకన్వీనర్ పిల్లి రామరాజుయాదవ్ సమక్షంలో బుధవారం బీజేపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచ్ కారంగి సైదులు, మార్త సైదులుయాదవ్, చెనగోని మహేష్, తదితరులున్నారు. కార్యక్రమంలో బోగరి అనిల్‌కుమార్, ప్రసాద్, ఎరెడ్ల సరస్వతి, సుధాకర్‌రెడ్డి, పోతెపాక లింగస్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



చిట్యాల : నగదు అందిస్తున్న సంఘం సభ్యులు

చిట్యాల: పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన గండమల్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు సీతారామాంజనేయ పాదుపు సంఘం సభ్యులు రూ.18 వేలనుసేకరించి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దాసరి భిక్షం, తీగల కిరణ్, దాసరి వెంకటేష్, దాసరి గోపాల్, పురం ప్రశాంత్, గండమల్ల రవి, అన్నిమల్ల అశోక్, మంచాల గణేశ్, వల్కి ఊసిరాం, బొప్పని హరిబాబు, తీగల రామకృష్ణ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలో ఇటీవల వడదెబ్బకు గురై మృతిచెందిన హమాలీ కార్మికుడు గుండ్లపల్లి వెంకటయ్య కుటుంబానికి వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ. 20 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బండారు శేఖర్, ఉపాధ్యక్షుడు ఇప్పలపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి పోతుగంటి సైదులు, బట్ట శ్రీనివాస్, నిమ్మల యాదగిరి, బండారు ధనంజయ్, కంది వీర సోములు, గిరి, వెంకన్న, వెంకటయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఓటును.. నోటుకు అమ్ముకోవద్దు



గ్రంథాలయంలో ఓటు అభ్యర్థిస్తున్న స్వతంత్ర అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్

మిర్యాలగూడ టౌన్ : ఓటును నోటుకు అమ్ముకోకుండా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంతో పాటు పోస్టాఫీసు వద్ద పింఛనుదారులు, ఉద్యోగులు, టీస్టాళ్ల వద్ద యువకులను ఓటు అభ్యర్థించారు. ప్రజాస్వామ్య ఫోరం నుంచి పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపించాలని కోరారు.

గ్రామాల్లో పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

నార్కట్‌పల్లి : లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు పోటాపోటీగా కొనసాగిస్తున్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, తొండల్‌వాయి, నార్కట్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె భూపాల్‌రెడ్డి, ఎల్లెందుల లింగస్వామి, శివ, బింగి మహేష్, శరత్, వేముల నర్సింహ, మట్టిపల్లి శ్రీను, వడ్డెగోని నర్సింహ, అజీజ్, విజయసింహ, శ్రవణ్‌కుమార్, లింగయ్య ప్రచారం నిర్వహించారు. నార్కట్‌పల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి తరఫున కో ఆప్షన్ సభ్యుడు వాజిద్ అలీ, దుబ్బాక శ్రీధర్, దోసపాటి విష్ణు, బొబ్బలి యాదగిరి, పుల్లెంల మహేష్, రమేష్, నార్కట్‌పల్లి, ఏపీ లింగోటంలో బీజేపీ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు, కొరివి శంకర్, మెడబోయిన శ్రీను, వడ్డెగోని రామలింగయ్య, మునుకుంట్ల గణేశ్, శ్రవణ్, నోముల నాగరాజు పాల్గొన్నారు.

సాగునీటి వృథా..అరికట్టేదెలా!



పల్లివాడ ఆనకట్ట గండ్ల నుంచి మూసీ నదిలోకి వృథాగా పోతున్న వరద నీరు



ఆనకట్ట ఎస్కేప్ తూము నుంచి వృథాగా పోతున్న వరద నీరు

- పల్లివాడ ఆనకట్ట నుంచి మూసీనదిలోకి వృథాగా పోతున్న వరదనీరు
- శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వకు తగ్గిన నీటి ప్రవాహం
- పట్టించుకోని అధికారులు

శాలిగౌరారం: నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల జిల్లాలో శాలిగౌరారం ప్రాజెక్టు లక్ష్యం నీరుగారిపోతోంది. నిత్యం ప్రవహించే మూసీ నది వరద నీటితో నిండుగా ఉండాల్సిన శాలిగౌరారం ప్రాజెక్టు జల కళ తప్పింది.

నీటిని నిలిపివేయడంతో..

మూసీ ప్రాజెక్టుకు ఎగువ భాగంలో నిర్మించిన ఆనకట్టల్లో శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చేందుకు పల్లివాడ వద్ద నిర్మించిన ఆనకట్ట చివరిది. పల్లివాడ ఆనకట్టకు ఎగువభాగంలో అసిఫ్‌నహర్, భీమలింగం, ధర్మారెడ్డి, బునాదిగాని, పిల్లాయిపల్లి, బాచారం ఆనకట్టలు ఉన్నాయి. ఈ ఆనకట్టల వద్ద కాలువల పరిధిలో పంటలకు ప్రస్తుతం నీటిని నిలిపివేయడంతో నీటి ప్రవాహం నేరుగా పల్లివాడ ఆనకట్టమీదుగా మూసీ నదిలోకి ప్రవహిస్తోంది. పల్లివాడ ఆనకట్ట వద్ద ఉన్న హెడ్‌రెగ్యూలేటర్ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వలోకి నీటిని మళ్లించడంతో మూసీ నదిలోని వరదనీరు శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. పల్లివాడ వద్ద ఉన్న హెడ్‌రెగ్యూలేటర్‌ను 1908వ సంవత్సరంలో నిజాం నవాబులు నిర్మించి అక్కడ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టు వరకు సుమారు 35 కిలోమీటర్ల పొడవు రాచకాల్వను తవ్వారు.

వానాకాలం పంటసాగు ప్రారంభమైతే..

20 రోజులుగా ప్రాజెక్టులోకి వరద నీరువచ్చి చేరుతున్నా నేటికీ తొమ్మిది అడుగుల నీటి మట్టానికి చేరుకోలేకపోయింది. అందుకు కారణం పల్లివాడ వద్ద మూసీ నదిపై ఉన్న ఆనకట్టకు గండ్లు పడడంతోపాటూ ఆనకట్టకు ఉన్న ఎస్కేప్ తూములకు షట్టర్లు లేకపోవడం. వానాకాలం పంట సీజన్ ప్రారంభమైతే ఎగువ భాగంలో ఉన్న ఆనకట్టలకు ఇరువైపులా ఉన్న కాల్వలకు వరద నీటిని మళ్లిస్తే ప్రాజెక్టు నిండడం కష్టతరమవుతుంది. ఒకవేళ రాచకాల్వలో నీటి ప్రవాహం జరిగినా పంట సీజన్ ప్రారంభమైతే రాచకాల్వ వెంట ఉన్న వందలాది విద్యుత్ మోటార్లు నీటిని ఎగువకు తోడేయనుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరగడం కష్టమే. వానాకాలం పంట సీజన్ ప్రారంభం కాకముందే రాచకాల్వ గండ్లు పూడ్చడంతోపాటు షట్టర్లను బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

1200 ఎకరాల విస్తీర్ణం..
21 అడుగుల నీటి సామర్థ్యం..

శాలిగౌరారం ప్రాజెక్టు 1200 ఎకరాల విస్తీర్ణంలో 21 అడుగుల నీటి సామర్థంతో 5 వేల ఎకరాల ఆయకట్టు కలిగి ఉంది. మండలంలోని శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, శాలిలింగోటం, రామగిరి, గురుజాల, అంబారిపేట, అడ్లూరు, ఊట్కూరు, బండమీదిగూడెం గ్రామాలు శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టుగా ఉన్నాయి.

ఆనకట్ట గండ్లను పూడ్చి ప్రాజెక్టు నింపాలి



“ పల్లివాడ వద్ద మూసీ నదిపై ఉన్న ఆనకట్టకు పడిన గండ్లను పూడ్చి నీటి వృథాను అరికట్టి శాలిగౌరారం ప్రాజెక్టును నింపాలి. ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చే రాచకాల్వను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలి. రాచకాల్వపై ఉన్న తూములకు షట్టర్లు బిగించి నీటి వృథాను అరికడితే ఆయకట్టుకు సాగునీటి ఇబ్బంది ఉండదు.

–చాడ హతీష్‌రెడ్డి, రైతు, రామగిరి

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు ఆలస్యం



“ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నీటి వృథా జరుగుతోంది. పల్లివాడ వద్ద ధ్వంసమైన ఆనకట్ట ఎస్కేప్ షట్టర్లతోపాటూ హెడ్‌రెగ్యూలేటర్ షట్టర్లు, రాచకాల్వ వెంట ఉన్న తూముల షట్టర్ల ఏర్పాటుకు రూ. 40 లక్షలు నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్‌పై ఉన్నతాధికారులకు నివేదిక అందజేసేందుకు సిద్ధమవుతున్నాం.

–సత్యనారాయణ, ఇరిగేషన్ డీఈఈ, తిరుమలగిరి డివిజన్

కాంగ్రెస్‌పై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారు

- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



శాలిగౌరారం: ఇటుకులపహాడ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడవకముందే కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసి సమావేశంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేయడంతోపాటూ హైదరాబాద్‌లో భూ కబ్జాలకు పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పి బీఆర్‌ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, చాడ హతీష్‌రెడ్డి, జేరిపోతుల చంద్రమౌళి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, చివుట సైదులు, అక్కెనపల్లి శ్రీరాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

కేతేపల్లి: భువనగిరి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం కేతేపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. దండు వెంకటేష్, జటంగి వెంకన్న, జటంగి సైదులు, టంగుటూరి సైదులు, వెంకటేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలమ్మగూడెంలో ఆయన ఇంటింటి ప్రచారంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లెబోయిన శ్రీలతకృష్ణ, నిమ్మనగోటి నర్సింహ, అశోక్, పులకరం లింగస్వామి, యాదయ్య, వెంకటరమణ ఉన్నారు.

చిట్యాల: భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా చిట్యాల మున్సిపాలిటీలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.



చండూరు : తాస్కానిగూడెంలో ప్రచారం చేస్తున్న పాల్వాయి స్రవంతిరెడ్డి

న్నారు. గుండ్రాంపల్లిలో ఎంపీపీ కొలను సునీత ఆధ్వర్యంలో, ఎలికట్టెలో ఎంపీటీసీ గొలనుగొండ దశరథ, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉస్కిళ్ళ నాగరాజు, పిట్టంపల్లిలో ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, వెలిమినేడులో గ్రామశాఖ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, పెద్దకాపర్తిలో మాజీ సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

చేనేత కార్మికులకు అండగా బీఆర్‌ఎస్

చండూరు(గట్టుప్పల్): చేనేత కార్మికులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉందని జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయన చేనేత కార్మికులను కలిసి ఓటు అభ్యర్థించారు. బండారు చంద్రయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ చండూరు మండలం తాస్కానిగూడెం, ఇడికూడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పాటల వెంకన్న, కురుపాటి సుదర్శన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మర్రిగూడ: భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చెరుకు లింగంగౌడ్, ఊరిపక్క నగేష్, అశోక్ గౌడ్, ఏరుకొండ అబ్బయ్య, అల్వాల్‌రెడ్డి, దొడ్డి శ్రీను, రఘు, హుస్సేన్, అక్రమ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో డబ్బు, మద్యం అరికట్టాలి



కేతేపల్లి: తుంగతుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మర్రిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని కొండూరు వట్టిపల్లి, బట్లపల్లి, మర్రిగూడ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, వసంత, భిక్షపమ్మ, వెంకటయ్య, నరసింహ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేరడలో..

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌కు మద్దతుగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల కమిటీ సభ్యుడు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేశ్, సంకోజు నర్సింహాచారి, కల్లూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు బుధవారం ఈదులూరు, కట్టంగూర్, ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి, మీరసాయిగూడెం గ్రామాల్లో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కట్ట బక్కయ్య, జాల రమేష్, మోహన్, రామకృష్ణ, మాద సైదులు, ఆంజనేయులు, కృష్ణ, రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, కూకుట్ల శోభన్, శ్రీనివాస్‌రెడ్డి, బయ్య వెంకన్న, బయ్య నాగయ్య, గండమళ్ల వీరయ్య పాల్గొన్నారు.

పిడుగుపడి మూడు పాడి గేదెలు మృతి

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మూడు పాడి గేదెలు మృతి చెందాయి. వివరాలు.. పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మైల లింగయ్య పశువుల కొట్టం వద్ద తన పాడి గేదెలను కట్టేసి ఉంచాడు. మంగళవారం ఆ కొట్టం సమీపంలో పిడుగు పడడంతో మూడు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెలకు పశువైద్యాధికారులు, రెవెన్యూ అధికారులు బుధవారం పంచనామా నిర్వహించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

రామగిరి(నల్లగొండ): అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తిప్పర్తి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన చిట్యాల సతీష్, చిట్యాల చరణ్ బొమ్మకల్ ఇసుక రిచ్ నుంచి తిప్పర్తి మండలం మర్రిగూడ గ్రామానికి అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా సర్వారం వద్ద పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ డి.రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీజేపీతోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం



కట్టంగూర్ : ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మునుగోడు: బీజేపీ పాలనతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఓబీసీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓబీసీ మహిళా విభాగం ఇన్‌చార్జ్ ఎం.భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మునుగోడులోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించే బూర నర్సయ్యగౌడ్‌ను భువనగిరి ఎంపీగా గెలిపించాలని కోరారు. గోపగోని సంధ్యారాణి, మండల అధ్యక్షురాలు ముచ్చపోతుల స్రవంతి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, నర్మద, యాదమ్మ, మాదగోని నరేందర్ గౌడ్, పుల్కరం సైదులు, కంభంపాటి జానయ్య, పందుల రవి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం అయిటిపాముల, కట్టంగూర్, కురుమర్తి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునిల్, జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్, మాచర్ల శ్రీనివాస్, ఎర్ర వంశీ, బొజ్జ సంజీవ్, తరుణ్ పాల్గొన్నారు.

రఘువీర్‌ను గెలిపించాలని ప్రచారం



ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ఇబ్రహీం

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్లగొండ పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు.

30వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం నల్లగొండ పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ మారగోని నవీన్‌గౌడ్ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన మంత్రి



పాఠకులతో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

రామగిరి (నల్లగొండ): జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పాఠకులు, నిరుద్యోగ అభ్యర్థులతో మాట్లాడి గ్రంథాలయంలో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా ఇప్పటికే మంత్రి గ్రంథాలయంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా 16 ఏసీలు ఏర్పాటు చేయించిన విషయం తెలిసిందే.

‘రైతు సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ’

మునుగోడు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయకుండా రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారతీయ నాయకుడు బండా శ్రీశైలం, గుర్జ రామచంద్రం ఆరోపించారు. బుధవారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మోదీ పాలనలో దేశ వ్యాప్తంగా 4.26 లక్షల మంది రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కుట్రలను తిప్పి కొట్టేందుకు ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘాల, సీపీఐ, సీపీఎం నాయకులు సురిగి చలపతి, చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, బండారి శంకర్, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు



చండూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చండూరు: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం చండూరు పట్టణం, కొండాపురం, పుల్లెంల గ్రామాల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో చండూరు ఎస్‌ఐ ఉప్పు సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



మునుగోడు : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి 5, 6వ వార్డుల్లో గడప గడపకు తిరిగి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భిక్షంరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్దం విజయ్, అశోక్‌రెడ్డి, భద్రారెడ్డి, నూక కిశోర్, వల్లా రాజు, బద్దం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

కేతేపల్లి: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. మండలంలోని చీకటిగూడెం గ్రామంలో ఎంపీటీసీ దాచేపల్లి నర్మద నాగేశ్వరావు, సింగిల్‌విండో డైరెక్టర్ చింతం వెంకటేశ్వర్లుతోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో చింతం రామలింగయ్య, కోట సైదయ్య, ముత్తినేని నర్సయ్య, వడ్డె ప్రవీణ్, వడ్డె సోమయ్య, చింతం శ్రీనివాస్, చింతం నాగయ్య, కోట నరేష్, కోట వీరయ్య, కోట సుదర్శన్, బొజ్జ సతీష్, వడ్డె బాలక్రిష్ణ, వడ్డె శ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, కోట పుల్లయ్య, కోట శ్రీనివాస్, కోట పూర్ణచందరావు, వెంబడి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ జటంగి ముత్తమ్మ, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, బీరం జాన్‌రెడ్డి, ఎ.నాగచారి, చింతా ఆంధ్రయ్య, బయ్య ముత్తయ్య, మట్టి సాల్మన్, ఎం.వేణు, జటంగి సైదులు, డి.సంపత్, వి.అబ్బయ్య పాల్గొన్నారు.

చిట్యాల: చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా సుంకెనెపల్లి, ఆరెగూడెం గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ కార్యదర్శి గార్లపాటి చంద్రశేఖర్, ఆవుల యాదయ్య, కక్కిరేణి బొందయ్య, ఊషయ్య, అయిలయ్య, కొత్త నర్సింహ, ఆవుల సైదులు, జానయ్య, కిశోర్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కట్టంగూర్‌లో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. కొంపెల్లి యాదయ్య, మర్రి రాజరత్నం, మిట్టపల్లి శివశంకర్ , ముక్కాముల శేఖర్, యర్కల సైదులు, ప్రసాద్, కన్నయ్య, సతీష్, గోషిక అంజన్‌కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, కాపుగంటి నరేష్, అక్బర్, సలీం, చంద్రయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

మునుగోడు: కాంగ్రెస్ పాలనతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, నారబోయిన రవిముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేయి గుర్తుకు ఓటువేయాలని కోరుతూ బుధవారం మునుగోడులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడారు. మండల ఇన్‌చార్జ్ కొలను రాజేందర్, ఎంపీపీ కర్నాటి స్వామి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పందుల భాస్కర్, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సాగర్ల లింగస్వామి, ఎండీ అన్వర్, కాటం వెంకన్న, పందుల మల్లేష్, ఆరేళ్ల సైదులు పాల్గొన్నారు.

మర్రిగూడ : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బుధవారం మర్రిగూడ, రాంరెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, పాల్వాయి అనిల్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, వీరమళ్ల లోకేష్, లవంగి నరసింహ, ఎరుకల యాదయ్య, మాదగోని శ్రీను, ఎరుకల నిరంజన్, భీమగాని యాదయ్య, పానుగోటి శేఖర్, గొర్రె నరసింహ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: నల్లగొండ మండలం కాజీరామారం గ్రామానికి చెందిన 100 మంది బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, షబ్బీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.